ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్
కోనసీమ
జిల్లా వార్తలు
సోమవారం 8 ఏప్రిల్ 2024 | 3



రంజాన్ వేళలు
ఇఫ్తార్ (సోమ) సా.6.25
సహరీ (మంగళ) ఉ.4.30

ఎండా కాలమ్

	గరిష్ఠం	కనిష్ఠం
అమలాపురం	36	28



చింతలూరు నూకాంబికకు మొక్కులు

ఆలమూరు: ఉభయ గోదావరి జిల్లాల్లో పేర్గాంచిన జాతర్లలో ఒక్కటైన చింతలూరు నూకాంబికా అమ్మవారి జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి చంటి పిల్లలతో కాగడాలు వేయించడంతో పాటు తుళ్లబిళ్ల, వారపోయుట, కావిడికోళ్ల మొక్కుబడులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ నోటిఫైడ్ ఫెస్టివల్ కావడంతో ఈవో కృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. విద్యుత్ దీపాలంకరణలు ఆకట్టుకున్నాయి. సోమవారం తీర్థం జరుగుతుంది.

...వివరాలు 5లో







11న పి.గన్నవరం, అమలాపురంల్లో

చంద్రబాబు, పవన్ కల్యాణ్ బహిరంగ సభలు

పి.గన్నవరం, ఏప్రిల్ 7: పి.గన్నవరం మూడు రోట్ల కూడలిలో ఈ నెల 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే బహిరంగ సభలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాల్గొంటారు. ఈ విషయాన్ని అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్, పి.గన్నవరం అసెంబ్లీ కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు నామన రాంబాబు ఆదివారం మీడియాకు తెలిపారు. హెలిపాడ్ ఏర్పాటుకు పోతవరం, పరిసర ప్రాంతాల్లో వున్న లే-అవుట్లను ఆర్‌అండ్‌బీ అధికారులు, పోలీసులు పరిశీలించారన్నారు. బహిరంగ సభకు ముందుగా ఉదయం రెండు పార్టీల ముఖ్య నాయకులతో అధినేతల సమావేశాలు జరుగుతాయని భావిస్తున్నారు. కాగా 11వ తేదీ రాత్రి అమలాపురంలో కూడా బహిరంగ సభ జరుగుతుందని సమాచారం.





పెద్దింట్లమ్మకు దండాలు

అంతర్వేది, ఏప్రిల్ 7: సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం గ్రామం మెండుపాలెం (చినకొల్లేరు)లో వెలసియున్న శ్రీపెద్దింట్లమ్మ వారి తీర్థ మహోత్సవాలు సోమవారంతో ముగియనున్నాయి. చివరి ఆదివారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆలయ ఆవరణలోని చలువ పందిళ్ల, కొబ్బరి తోటల్లో విందు భోజనాలు ఆరగించి సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయాయి. వారికి తిరుగు ప్రయాణాల్లో ఆలయ సిబ్బంది, పోలీసులు సేవలు అందించారు.



అమలాపురం రైతు బజారులో నిరుపయోగంగా ఉన్న దుకాణాలు

ఇరవై ఏళ్లుగా ఇలాగే!

- అమలాపురంలో అక్కరకు రాని రైతు బజారు
- అలంకారప్రాయంగా దుకాణాల సముదాయం
- అయినా పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



వివరాలు లేకుండా ధరల పట్టిక బోర్డు

అమలాపురం టౌన్, ఏప్రిల్ 7: కూరగాయలు సాగు చేసే రైతులకు లాభసాటిగా... దళారుల ప్రమేయం లేకుండా తాజా కూరగాయలను అన్ని వర్గాల ప్రజలకు తక్కువ ధరకు అందించే లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అమలాపురంలో రైతు బజారు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో అదే సమయంలో ఏర్పాటుచేసిన ఎన్నో రైతు బజార్లు ఎందరికో అందుబాటులో ఉండగా ఏ గ్రహణం పట్టిందో ఏమో అమలాపురంలోని రైతు బజారు అనతి కాలంలోనే తన ప్రాభవాన్ని కోల్పోయింది. సువిశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు బజారు సుమారు రెండు దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్నా అటు పాలకులు, ఇటు అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

అట్టహాసంగా ప్రారంభం...

అందరికీ అందుబాటులో ఉండాలనే ఆలోచనతో అమలాపురం ఆర్టీసీ బస్టాండు సెంటరుకు సమీపంలో రైతు బజారును 2000 నవంబరు 16న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, లోక్ సభాపతి జీఎంసీ బాలయోగి, నాటి కేంద్ర రైల్వే శాఖ మంత్రి మమతా బెనర్జీ ప్రారంభించారు. రైతు బజారు ఏర్పాటుకు అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు విశేషంగా కృషి చేశారు. తొలినాళ్లలో దుకాణాల సముదాయమంతా కిటకిటలాడుతూ ఉండేది.

తక్కువ ధరకే తాజా కూరగాయలు..

అమలాపురం పట్టణం, పరిసర ప్రాంతాల్లోని లంక గ్రామాల్లో పండించిన కూరగాయలు, ఆకు కూరలను రైతు బజారుకు తీసుకొచ్చి దళారుల ప్రమేయం లేకుండా విక్రయించేవారు. దీంతో ప్రజలకు తక్కువ ధరకే కూరగాయలు లభించేవి. రైతులకు లాభసాటి అయ్యేది, సమీప మండలాల్లోని మార్కెట్లలో ధరలు కూడా నియంత్రణలో ఉండేవి.

84 షాపులున్న సముదాయంలో...

కూరగాయలు, ఆకు కూరలతో పాటు ఇతర నిత్యావసర వస్తువులు విక్రయించే లక్ష్యంతో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో 84 షాపులతో సముదాయాన్ని నిర్మించారు. విద్యుత్, తాగునీరుతో పాటు వ్యాపారులకు, ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలూ కల్పించారు. వాహనాల పార్కింగ్‌కు అవకాశం ఉంది. ఏ గ్రహణం పట్టిందో ఏమో ఇరవై ఏళ్లుగా అతీగతీ లేకుండా వుంది. ఏ నాయకులు అధికారంలోకి వచ్చినా ఆ ప్రాంగణాన్ని చూసి వెళ్లిపోవడం తప్ప ఇంతవరకు చేసిందేమీ లేదు. దీంతో ప్రస్తుతం ఒక కూరగాయల దుకాణం మాత్రమే నిర్వహిస్తున్నారు. మార్కెట్ ధరలతో ఒక బోర్డు ఉన్నా ధరల వివరాలు వేసేవారు కూడా లేకుండా పోయారు. ఎస్టేట్ ఆఫీసర్, గార్డు విధులు నిర్వర్తిస్తున్నారు.

టీడీపీ హయాంలో నిర్మించిన రైతు బజారు ఎప్పుడు పూర్వవైభవం సంతరించుకుంటుందోనని అందరూ ఎదురు చూస్తున్నారు. రైతు బజారు ప్రాంగణమంతా పిచ్చిమొక్కలతో నిండిపోయింది. రహదారి కూడా పూర్తిగా దెబ్బతింది. మంత్రి హోదాలో పినిపే విశ్వరూప్ పలు పర్యాయాలు ఆ ప్రాంగణాన్ని సందర్శించారు. వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏళ్ల గడిచిపోయినా పట్టించుకున్న నాథుడే లేడు. రైతు బజారును పర్యవేక్షించే సిబ్బంది కోసం కేటాయించిన గదులకు తాళాలు వేసి వున్నాయి. ఇదే ప్రాంగణంలో అమలాపురం మార్కెట్ కమిటీ భవనంతో పాటు అధికారుల భవనాలు, గెస్ట్‌హౌస్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రతిపాదించారు. నూతనంగా అధికారంలోకి వచ్చే వారైనా రైతు బజారును వినియోగంలోకి తీసుకువస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



రైతు బజారును పర్యవేక్షించే సిబ్బంది కోసం కేటాయించిన గదులకు తాళం వేసి ఉన్న దృశ్యం

కోరిన కోర్కెలు తీర్చే దైవం... ఏడు శనివారాల వెంకన్న దర్శనం... ఏడేడు జన్మల పుణ్యఫలం... అంటూ కోనసీమ తిరుమలగా విరాజిల్లుతోంది వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం. ఈ దేవస్థానానికి ఇటీవల డిప్యూటీ కమిషనరు హోదా కూడా దక్కింది. వార్షిక ఆదాయం రూ.20కోట్ల నుంచి రూ.22కోట్లకు పెరిగింది. పదేళ్ల నుంచీ అంతకంతకూ పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా అప్పటి, ఇప్పటి పాలకులు, ధర్మకర్తల మండళ్ల సహకారంతో కోట్లాది రూపాయలతో ఆలయాన్ని అభివృద్ధి చేశారు. అయితే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నారు.



క్యూలైన్లలో గంటల కొద్దీ భక్తుల నిరీక్షణ

- డీసీ హోదా దక్కినా వాడపల్లి వెంకన్న భక్తులకు తప్పని కష్టాలు
- ఆరు బయటే నిద్ర... కటిక నేలపై అన్నప్రసాదం
- క్యూలైన్లలో స్పృహ కోల్పోతున్న పలువురు భక్తులు
- పుష్కరిణి, అన్నదాన భవనాల నిర్మాణం హుళక్కేనా!

ఉత్సవాలకు కోట్లు... భక్తులకు పాట్లు



పునాదికే పరిమితమైన అన్నదాన భవన నిర్మాణ పనులు

ఆత్రేయపురం, ఏప్రిల్ 7: వాడపల్లి శ్రీనివాస ప్రాంగణంలోని 82 సెంట్లలో రూ.6.25 కోట్లతో వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి ఏడాది క్రితం శంకుస్థాపన చేశారు. దాతలు విరివిగా విరాళాలు ఇస్తున్నారు. వీటికి దేవదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధులు కలిపి భవనం నిర్మించాల్సి ఉంది. మంజూరు ఉత్తర్వులు లభించకపోవడంతో పనులు ముందుకు సాగట్లేదు. దీంతో తాత్కాలిక షెడ్డులో ఆరు బయట నిలుచుని, కటిక నేలపై కూర్చుని అన్నప్రసాదం స్వీకరించాల్సి వస్తోంది.

ఆలయ ముఖ మండపం ఎదురుగా తిరుమల తరహాలో పుష్కరిణి నిర్మించేందుకు ఏడాదిన్నర క్రితం రూపకల్పన చేశారు. అప్పట్లో చెరువు పూడిక తొలగింపు పనులు చేపట్టారు. ప్రస్తుతం రూ.2.80 కోట్లతో పుష్కరిణికి ప్రతిపాదనలు పంపించినా మంజూరు లభించకపోవడంతో పనులు నిలిచిపోయాయి.

దర్శనాలను విశిష్ట దర్శనం, లఘు దర్శనం, ఉచిత దర్శనం, వేద ఆశీర్వచన దర్శనంగా విభజించారు. వేద ఆశీర్వచనం రూ.1,116 కాగా వారు 40 నిమిషాల్లో స్వామివారి దర్శనం అవుతుంది. రూ.200 విశిష్ట దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతుంది. లఘు దర్శనం రూ.50, ఉచిత దర్శనాలకు గంటల తరబడి క్యూలైన్లలో నిలుచోవాల్సి వస్తోంది. దీంతో కొందరు స్పృహ తప్పి పడిపోతున్నారు. వృద్ధులు, చిన్నారులు ఊపిరి ఆడక అల్లాడిపోతున్నారు. క్యూలైన్ల నుంచి బయటకు వచ్చే మార్గం ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. క్యూ కాంప్లెక్స్, టిక్కెట్టు స్లాట్ విధానం అమలు చేస్తే భక్తులకు స్వామివారి దర్శనం సులభతరం అవుతుంది.



అసంపూర్తిగా మిగిలిన పుష్కరిణి చెరువు పనులు

ప్రతిఏటా తిరుమల తరహాలో స్వామివారి వార్షిక కల్యాణం, బ్రహ్మోత్సవాలు, పవిత్రోత్సవాలు, అధ్యయనోత్సవాలు, గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నారు. వీటితో పాటు ఇతర పర్వదినాల్లో ఫల, పుష్ప, విద్యుత్ అలంకరణలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయినా భక్తుల సమస్యలపై దృష్టి పెట్టకపోవడం గమనార్హం. దర్శనం కోసం గంటల తరబడి పడిగాపులు పడడం, కాలినడకన వచ్చేవారికి సరైన వసతులు కల్పించకపోవడం, కావాల్సినన్ని స్నానపు గదులు లేకపోవడం, చెప్పులు విడిచేందుకు స్టాండు లేకపోవడంపై భక్తుల నుంచి విమర్శలు వినిపిస్తున్నారు. అంతేగాక డార్మెటరీ, వసతి గృహాలు లేకపోవడంతో రాత్రివేళల్లో భక్తులు ఆరు బయటే నిద్రిస్తున్నారు. కనీస వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు. స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది అరకొర సేవలు అందిస్తున్నారు. ప్రముఖ వైద్యుడిని నియమించడంతో పాటు అంబులెన్స్ సదుపాయం కల్పించాల్సి వుంది.

ఆలయ ధర్మకర్తల మండలి గడువు ఫిబ్రవరి 26తో ముగిసింది. ప్రస్తుతం డిప్యూటీ కమిషనరు ఏలుబడిలో వుంది. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ప్రొటోకాల్ దర్శనాలను నిలుపుదల చేశారు. ఈ మేరకు గుడి ఆవరణంతా ఫ్లెక్సీలు పెట్టారు. ఉప కమిషనరు వచ్చి ఇంకా రెండు నెలలు కూడా కాకపోవడంతో పాలనపై పట్టు సాధించలేకపోయారు. దీంతో కొంత మంది సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అధికారులు, సిబ్బంది నడుమ సమన్వయం కొరవడింది. ధర్మకర్తల మండలి లేకపోవడంతో ఆడింది ఆట పాడింది పాటగా కొంతమంది సిబ్బంది వ్యవరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది.



చెప్పుల స్టాండు లేక గుడి బయటే బయట వదిలివెళ్తున్న భక్తులు



నేలపై కూర్చుని, నిలుచుని అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



వేలాది మంది భక్తులు తరలి వస్తుండడంతో ఆలయ భద్రత దృష్ట్యా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటుకు అప్పటి డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. వాడపల్లి ముఖ్య కూడలి వద్ద పోలీస్ అవుట్‌పోస్టు నిర్మించి ఏడాది పూర్తవుతోంది. సిబ్బందిని నియమించకపోవడంతో అది అలంకారప్రాయంగా మారింది. గుడికి వచ్చే భక్తుల బైక్‌లు, సెల్‌ఫోన్లు, పర్సులదొంగతనాలు జోరుగా సాగుతున్నాయి. వీటి నిరోధానికి పోలీస్ అవుట్‌పోస్టు సేవలు ఎంతో అవసరం.







అమలాపురం సబ్ డివిజన్ పరిధిలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు, కేంద్ర బలగాల సిబ్బంది

చెక్‌పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు: ఎస్పీ శ్రీధర్

అమలాపురం, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ఆదివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్టు ఎస్పీ ఎస్.శ్రీధర్ తెలిపారు. అమలాపురం, రామచంద్రపురం సబ్ డివిజన్ల పరిధిలోని పలు గ్రామాల్లో పోలీసులతో కలిసి కేంద్ర బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించినట్టు తెలిపారు. ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా ఆదేశాల మేరకు శనివారం ఎస్ఈబీ బృందాలు విస్తృత దాడులు నిర్వహించాయి. అమలాపురం సబ్ డివిజన్ పరిధిలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి 9డ్యూటీ పెయిడ్ లిక్కర్ సీసాలు, 1.62 లీటర్ల ఐఎంఎల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కొత్తపేట సబ్ డివిజన్‌లో ఒక వ్యక్తిని అరెస్టు చేసి 6 డ్యూటీ పెయిడ్ లిక్కర్ సీసాలు, 1.08 లీటర్ల ఐఎంఎల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేశారు. రామచంద్రపురం సబ్ డివిజన్ పరిధిలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి రెండు నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ సీసాలు, 1.5 లీటర్ల ఐఎంఎల్ స్వాధీనం చేసుకున్నారు. రాజోలు, ముమ్మిడివరం, ఆలమూరు ఎస్ఈబీల పరిధిలో నిర్వహించిన దాడుల్లో ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 25 డ్యూటీ పెయిడ్ లిక్కర్ సీసాలు, 4.50 లీటర్ల ఐఎంఎల్ స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. ఉప్పలగుప్తం, రామచంద్రపురం పోలీసుస్టేషన్ల పరిధిలో కేంద్ర బలగాలు ఫ్లాగ్‌మార్చ్ జరిపి ప్రజలకు భరోసా కల్పించినట్టు ఎస్పీ చెప్పారు.

నిఘాను చెక్‌పోస్టులకే పరిమితం చేయొద్దు

- కలెక్టర్ హిమాన్షు శుక్లా

అమలాపురం టౌన్, ఏప్రిల్ 7: నిఘాను చెక్ పోస్టులకు మాత్రమే పరిమితం చేయకుండా ఇతర మార్గాలకు కూడా విస్తరింపజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్రస్థాయి బృందాలతో పోలీసు, ఎస్ఈబీ, ప్రొహిబిషన్-ఎక్సైజ్, ఐటీ, ఫారెస్ట్, బ్యాంకింగ్ తదితర ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం, సొమ్ములు, మత్తు పదార్థాల రవాణాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వే లెన్స్ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎంసీఎంసీ టెలికాస్ట్ సర్టిఫికెట్ పొందిన తర్వాతే ప్రచారం చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా జరిగే ప్రసారాలు, ప్రకటనలను ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద పరిగణిస్తామన్నారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నీటిపై చర్యలు తీసుకుంటామన్నారు. కంట్రోల్ రూమ్, సీ-విజిల్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

కూటూరు సంఘటనపై గిరిజనాగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వంతల

● ఎన్నికల కమిషన్ విచారణ జరిపించాలని డిమాండ్

కూనవరం, ఏప్రిల్ 7: శనివారం జరిగిన వైసీపీ ప్రచారంలో కూటూరులో ఇద్దరు గిరిజనులు గాయాలపాలుకావడంతో గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అధికార మత్తులో వైసీపీ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అమాయక గిరిజనులపై దాడి చేయిస్తున్నారన్నారు. జరిగిన సంఘటనపై ఎన్నికల కమిషన్ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపై గిరిజనులంతా ఏకం కావాలని ఎమ్మెల్సీ అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ ప్రకటించారు. బీజేపీ నాయకులు పాయం వెంకయ్య సైతం కూటూరు సంఘటనపై పూర్తి విచారణ జరిపిం చి దోషులను శిక్షించాలన్నారు. టీడీపీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ కేసు ను పోలీసులు పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇద్దరు గిరిజనులకు తీవ్ర గాయాలైనప్పటికీ తోపులాటలో గాయమైనట్లు చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వంతల విమర్శించారు. సంఘటనపై డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పొడియం అప్పారావు, గడేసుల ప్రేమ్‌చంద్, రసూల్, వెంకటేష్, మహిళా నాయకులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గిరిజన నాయకులు

ఎమ్మెల్సీ, పోలీసులపై చర్యలు తీసుకోవాలి

● టీడీపీ మండలాధ్యక్షుడు కారం సురేష్‌బాబు

రంపచోడవరం ఏప్రిల్ 7: ఎన్నికల ప్రచారం పేరుతో రాత్రి పూట ఆదివాసీ గ్రామాల్లో గొడవలు పెడుతున్న వైసీపీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టీడీపీ మండలాధ్యక్షుడు కారం సురేష్‌బాబు అన్నారు. ఆదివారం కూనవరం మండలంలోని కూటురు గ్రామంలో ఎమ్మెల్సీ ప్రచారానికి వెళ్లగా వైసీపీ పాలనలో తమ సమస్యలు పరిష్కారం కాలేదని ప్రశ్నించిన అమాయక గిరిజనులపై అనంతబాబు అనుచరులు, పోలీసులు దాడి చేయడం దారుణమని కారం సురేష్‌బాబు అన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు కండిషనల్ బెయిల్ రద్దు చేయాలన్నారు.

తుపాకులతో కొట్టించడం దుర్మార్గం

● బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోళ్ల బొజ్జిరెడ్డి

రంపచోడవరం ఏప్రిల్ 7: కూనవరం మండలం కూటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ ప్రజల సమస్యలు తెలుసుకోవాల్సింది పోయి, ఆదివాసీ యువకులను తుపాకులతో కొట్టించడం దుర్మార్గం అని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోళ్ల బొజ్జిరెడ్డి అన్నారు. వైసీపీ పాలకులకు దళితులు, ఆదివాసీలు అంటే చులకనా అని, హంతకుడికి ఎన్నికల కోడ్‌లో ప్రచారానికి అనుమతి లేకుండా చర్యలు తీసుకోవాలని సోళ్ల బొజ్జిరెడ్డి కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు.

9 గ్యారెంటీలతో ఏపీకి న్యాయం

● ఏఐసీసీ అబ్జర్వర్ మనోజ్ చౌహాన్, ఎంపీ అభ్యర్థి గిడుగు

రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 7: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ 9 గ్యారెంటీలతో న్యాయం చేస్తుందని ఏఐసీసీ రాష్ట్ర పరిశీలకుడు మనోజ్‌చౌహాన్ అన్నారు. రాజమహేంద్రవరం హోటల్ ఆనంద్ రీజెన్సీ పందిరి హాలులో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రధాని మోదీ, అమిత్ షాలను ఎదుర్కొనే ఏకైక నాయకుడు రాహుల్‌గాంధీ అని చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజలందరినీ కాంగ్రెస్ నాయకులు కలవాలని, రాష్ట్రానికి జరిగిన అన్యాయం, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు వివరించాలన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ ప్రత్యేక హోదాను తీసుకురాలేపోయిందన్నారు. రాష్ట్రానికి న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ అన్నారు. రాజమహే ంద్రవరం లోక్‌సభ అభ్యర్థి గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసులం తామేనని జగన్ కేవలం వైఎస్ఆర్ ఆస్తికి మాత్రమే వారసుడని స్పష్టం చేశారు. దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు సుంకర పద్మశ్రీ, జంగా గౌతమ్, ఎస్ఎన్ రాజా, రాజమహేంద్రవరం సిటీ అభ్యర్థి బోడా వెంకట్, రూరల్ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్, అనపర్తి అభ్యర్థి డాక్టర్ యళ్ళ శ్రీనివాసరావు, రాజానగరం అభ్యర్థి ఎం.వెంకటశ్రీనివాస్, కొవ్వూరు అభ్యర్థి అరిగెల అరుణకుమారి, నిడదవోలు అభ్యర్థి పెదిరెడ్డి సుబ్బారావు, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి శ్రీనివాస్, సీపీఐ నుంచి కొండలరావు, సీపీఐ కార్యదర్శి ముళ్ళ మాధవ్, మార్టిన్ లూథర్, ఆకుల సూర్యభాగ్యలక్ష్మి, కృష్ణాజిల్లానాయకులు సంజీవరెడ్డి, కొత్తూరి శ్రీను, మట్టాప్రసాద్, రవి పాల్గొన్నారు.



సమైక్య అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వాడపల్లిలో ఘనంగా అధ్యయనోత్సవాలు

● గరుడ, సింహ వాహనాలపై స్వామివారి గ్రామోత్సవం



గరుడు, సింహ వాహనాలపై స్వామివారి గ్రామోత్సవం

ఆత్రేయపురం, ఏప్రిల్ 7: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు ఆదివారం మూడోరోజుకు చేరుకున్నాయి. వసంత మండపంలో వేద పండితులు చతుర్వేద పారాయణ, ద్రవిడ వేద పారాయణలను ఘనంగా నిర్వహించారు. రాత్రి మేళతాళ, మంగళ వాయిద్యాలు, బాణసంచాకాల్పుల నడుమ గరుడ, సింహవాహనాలపై స్వామివారు తిరు వీధుల్లో భక్తులను కటాక్షించారు. చంగోలం పారాయణం శాస్త్రోక్తంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉప కమిషనరు, ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ ఏర్పాట్లను ర్యవేక్షించారు.

నరసన్నకు హైకోర్టు జస్టిస్ పూజలు



హైకోర్టు జస్టిస్ రవినాథ్‌తిహారికి స్వామి ఫొటో అందిస్తున్న సూపరింటెండెంట్ విజయసారథి

అంతర్వేది, ఏప్రిల్ 7: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ రవినాథ్‌తిహారి ఆదివారం విచ్చేశారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు, స్వామివారి దర్శనం అనంతరం రవినాథ్ తిహారికి వేద పండితులచే మహదాశీర్వచనం జరిపించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయసారథి,రాజోలు జడ్జీలు తదితరులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న ట్రక్కు ఆటో

● ఎనిమిది మందికి గాయాలు

ముమ్మిడివరం, ఏప్రిల్ 7: ఆటోను వెనుక నుంచి ట్రక్కు ఆటో ఢీకొనడంతో ఏడుగురు ప్రయాణికులు, ఆటో డ్రైవర్ గాయపడ్డాడు. ఆదివారం ఉప్పలగుప్తం మండలం కూనవరం నుంచి యానాం శుభ కార్యక్రమానికి ఆరుగురు మహిళలు, ఓ వ్యక్తి ఆటోలో వెళ్తున్నారు. 216 జాతీయ రహదారి బొండాయి కోడు పెట్రోల్ బంకు సమీపంలో ఆటోను వెనుక నుంచి ట్రక్కు ఆటో ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జు అయింది. ఆటోలో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు నేలపాటి రమేష్‌బాబు-లోకుమారి, చల్లపల్లికి చెందిన కాగిత సుహాసినిలు తీవ్రంగా గాయపడగా, చల్లపల్లికి చెందిన కాగిత దుర్గారత్నం, బుంగా నర్సమ్మ, కూనవరానికి చెందిన బడుగు రాజేశ్వరి, కిత్తన చెరువుకు చెందిన జొన్నాడ ధనలక్ష్మి, కూనవరానికి చెందిన ఆటో డ్రైవర్ నేలపాటి చంటిబాబు గాయపడ్డారు. వీరిని అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ముమ్మిడివరం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సత్యదేవుడి ప్రధానాలయం

ధ్వజస్తంభం తొలగింపు

● 15 గ్రాముల బంగారు, ఇతర లోహాలు లభ్యం

● నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో వేయాలని నిర్ణయం



పూర్తిగా తొలగించిన సత్యదేవుడి ఆలయ ధ్వజస్తంభం



ధ్వజస్తంభం అడుగుభాగంలో లభించిన బంగారం, తదితర లోహాలు

అన్నవరం, ఏప్రిల్ 7: రత్నగిరివాసుడైన సత్యదేవుడి ప్రధానాలయంలో శిథిలావస్థకు చేరిన ధ్వజస్తంభం తొలగింపు ప్రక్రియను ఆదివారం పూర్తిచేశారు. అడుగుభాగంలో సుమారు 15 గ్రాముల బంగారం ఇతర లోహాలు లభ్యమయ్యాయి. వీటిని కొత్తగా లోహాలతోపాటు నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన రోజున అడుగుభాగంలో వేయనున్నట్లు ఆలయ ఈవో రామచంద్రమోహన్ తెలిపారు. ఈనెల 18 నుంచి నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ప్రారంభమై 22న ప్రతిష్ఠించనున్నారు. సుమారు రూ.4కోట్ల వ్యయంతో నెల్లూరుకు చెందిన ఒక దాత అందించనున్నారు. నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈకార్యక్రమానికి దేవదాయశాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్‌ను ఆహ్వానించనున్నట్లు ఆలయవర్గాలు వెల్లడించాయి. భక్తులు, గ్రామస్థులు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనకు విచ్చేయాలని అధికారులు కోరారు. మరో వందేళ్ల వరకు ఇటువంటి కార్యక్రమం జరగనందున అధికసంఖ్యలో భక్తులు విచ్చేస్తారని అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉగాది వేడుకలకు సత్యదేవుడి ఆలయం ముస్తాబు

● పంచాంగ పఠనం ఇతర వైదిక కార్యక్రమాలు

అన్నవరం, ఏప్రిల్ 7: ఈనెల 9న క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకుని అన్నవరం సత్యదేవుడి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు ఆలయ ఈవో రామచంద్రమోహన్ తెలిపారు. వేకువజామున సుప్రభాతసేవ అనంతరం స్వామి, అమ్మవార్లకు అభ్యంగన స్నానమాచరింపచేసి నూతన పట్టువస్త్రాలను ధరింపచేసి ఉదయం 9గంటలకు పంచాంగ ఆవిష్కరణ, 9.30కి గొల్లపల్లి సుబ్రహ్మణ్య ఘనాపాఠిచే పంచాంగ శ్రవణం, 10గంటలకు ఉగాది పచ్చడి వితరణ గావించి 5గురు పండితులకు ఉగాది పురస్కారాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కళామందిరంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు, 11గంటలకు వెండి రథంపై స్వామి,అమ్మవార్ల ఊరేగింపు, రాత్రి 7గంటలకు కొండదిగువ వెండిగజవాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు.

సత్యదేవుడి ఆలయ విశిష్టత, వైదిక కార్యక్రమాలపై

డాక్యుమెంటరీ చిత్రీకరణకు ఉత్తర్వులు

అన్నవరం, ఏప్రిల్ 7: అన్నవరం సత్యదేవుడి ఆలయ విశిష్టత, నిత్యం జరిగే వైదిక కార్యక్రమాలపై డాక్యుమెంటరీ చిత్రీకరించాలని దేవదాయ కమిషనర్ ఆదేశాల మేరకు ఈవో రామచంద్రమోహన్ ఆదివారం చిత్రీకరణ సంస్థకు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిని ఆదిరాజు సినీక్రియేషన్స్ సంస్థ చిత్రీకరిస్తోంది. డిజిటల్ ఫార్మట్‌లో సుమారు 20 నిమిషాల నిడివితో వీటిని చిత్రీకరిస్తామని నిర్మాణ సంస్థ డైరెక్టర్ కార్తీక ఆదిరాజు తెలిపారు. ఆలయంలో జరిగే నిత్య కార్యక్రమాలతో పాటుగా ప్రతీ సంవత్సరం ఆలయంలో నిర్వహించే పండుగలు, బ్రహ్మోత్సవాలు, తెప్పోత్సవం, గిరిప్రదక్షిణ, రత్నగిరిపై ఉన్న ఉపాలయాలు, స్వామివారి ప్రసాదం విశిష్టత, తదితర అంశాలను చిత్రీకరించనున్నట్లు ఆమె తెలిపారు. గతంలో సింహాచలం ఆలయ విశిష్టత డాక్యుమెంటరీని తమ నిర్మాణ సంస్థ చిత్రీకరించిందన్నారు. కార్యక్రమంలో పీఆర్వో కృష్ణారావు తదితరులు ఉన్నారు.



డాక్యుమెంటరీ చిత్రీకరణకు ఉత్తర్వులు అందజేస్తున్న ఈవో రామచంద్రమోహన్

రంపచోడవరం అభ్యర్థిని మార్పు ఉండదు

● అధిష్ఠానం నిర్ణయం మేరకు క్యాడర్ సమన్వయంతో ముందుకెళ్లాలి

● రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసరావు



మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకుడు శ్రీనివాసరావు

ఎటపాక, ఏప్రిల్ 7: రంపచోడవరం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మార్పు ఉండదని, త్వరలో అభ్యర్థి మార్పు జరుగుతుం దంటూ వస్తున్న వదంతుల్లో వాస్తవం లేదని టీడీపీ రంపచోడవరం నియోజకవర్గ పరిశీల కుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గుండాల కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత (2019) ఎన్నికల్లో జరిగిన తప్పు ఒప్పులను పరిగణనలోకి తీసుకుని, ఈ సారి అభ్యర్థిని విషయంలో పార్టీ అధి ష్ఠానం నిర్ణయం తీసుకుందని చెప్పా రు. రెండు రోజుల కిందటే అధినేత చంద్రబాబు ఈ విషయం తెలియజేయాలని తనకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. పార్టీలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వేరే అభ్యర్థిని ప్రకటిస్తారని ప్రచారం చేస్తున్నారని , అందులో నిజంలేదని తెలిపారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు నియోజకవర్గంలో క్యాడర్ అంతా సమన్వయంతో పనిచేస్తూ మిరియాల శిరీషాదేవీ గెలుపునకు కృషిచేయాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు అన్ని అంశాలను బేరీజు వేసుకుని, అభ్యర్థిని విషయంలో తుది నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈసారి టీడీపీ గెలుపు అవకాశమున్న ఈ ప్రాంతంలో గ్రూప్ వర్గాలతో పనిచేస్తే, పార్టీకి నష్టం వాటిల్లుతుందని, అటువంటి నాయకులు, కార్యకర్తలపై పార్టీ అధిష్ఠానం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. పార్టీకోసం కష్టపడిన వారికి, గుర్తింపు ఉంటుందని, పార్టీ అధికారంలోకి రాగానే గుర్తింపునకు తగిన న్యాయం జరుగుతుందని చెప్పారు. 15 ఏళ్ల తర్వాత ఈసారి ఎన్నికల్లో రంపచోడవరం గడ్డపై టీడీపీ జెండా ఎగరువేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరావు, పార్టీ సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, మాజీ వైఎస్ ఎంపీపీ రావిమాధవ రావు, సీనియర్ నాయకులు నలజాల శ్రీకాంత్ చౌదరి, బొల్లా పుల్లయ్య, ఏలూరి వెంకన్న, బాచినేని మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో ఉమ్మడి జిల్లా ఆర్చరీ పోటీలు

పిఠాపురం, ఏప్రిల్ 7: కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ఆర్చరీ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 50మంది క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు. ఇండియన్ రౌండ్ విభాగంలో సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో విజేతలకు పతకాలు, బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. పోటీలను ప్రారంభించి పర్యవేక్షించిన వారిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జేఎస్ఎస్ గోపాలకృష్ణ, పి.లక్ష్మణరావు, రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, సీహెచ్‌వీ రమణ, కె.చిన్నబ్బాయి, జి.శివప్రసాద్, బి.సతీష్, పి.సాయి ఉన్నారు.



ఆర్చరీ పోటీల్లో విజేతలైన క్రీడాకారులు

దున్నపోతుతో తొక్కిస్తే.. పాపాలు పోతాయట!

● పోలేరమ్మ జాతరలో వింత ఆచారం ● అంతా మంచి జరుగుతుందనే నమ్మకం



దున్నపోతుతో తొక్కించుకుంటున్న మత్స్యకారులు

అమీనాబాద్(కొత్తపల్లి), ఏప్రిల్ 7: దున్నపోతుతో తొక్కించుకుంటే పాపాలు పోతాయన్నది కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం అమీనాబాదు మత్స్యకారుల నమ్మకం. దీనిలో భాగంగా ఆదివారం నిర్వహించిన పోలేరమ్మ జాతరలో ఈ వింత ఆచారంతో గ్రామస్తులు దున్నపోతుతో తొక్కించుకుని ఆనందపరవశ్యులయ్యారు. జాతర ముందురోజున ఇలా దున్నపోతుతో తొక్కించుకుంటే అంతా మంచి జరుగుతుందనే నమ్మకంతో పోటీలు పడ్డారు. వందలాది మంది మత్స్యకారులు ఇందులో పాల్గొన్నారు.

నూకాంబికా జాతర ఉత్సవాలు ప్రారంభం



ఆలమూరు, ఏప్రిల్ 7: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా ఆలమూరు మండలం చింతలూరులో నూకాంబికా అమ్మవారి జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. చంటి పిల్లలతో కాగడాలు వేయించడంతో పాటు తుళ్లబిళ్ల, వారపోయుట, కావిడి కోళ్ల మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసినట్టు ఈవో ఎంఎస్ఆర్ కృష్ణ తెలిపారు. జాతరలో విద్యుత్ కాంతులు ఆకట్టుకున్నాయి. ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ఆలమూరు ఎస్ఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో దాదాపు 300 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేశారు.చింతలూరు నూకాంబికా అమ్మవారికి భక్తులు 20కిలోలతో వెండి ఆభరణాలు తయారు చేయించారు. స్థానిక భక్తుల సహకారంతో సేకరించిన వెండిహారంతో పాటు చేయించిన పలు ఆభరణాలను ఉత్సవాల సందర్భంగా ఆదివారం అలంకరించారు.

ఆకట్టుకున్న ఆర్ట్ ఎగ్జిబిషన్

పెద్దాపురం, ఏప్రిల్ 7: పెద్దాపురంలోని స్థానిక శ్రీప్రకాష్‌లో సినర్జీస్ పాఠ శాలలో హరివిల్లు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వ హించిన ఆర్ట్ ఎగ్జిబిషనర్ ఎంతగానో ఆకట్టుకుంది. ఎగ్జిబిష న్‌లో భాగంగా దేశంలో పలు రాష్ట్రాల్లో ఉన్న సంస్కృతీ సంప్రదాయాలు, ఆచారాలు, పండుగలు తదితర విషయాల ను చిన్నారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సీహెచ్ విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ తమ పాఠశాల లో హరివిల్లు పేరుతో ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నా రు. కార్యక్రమంలో ఆకడమిక్ కలరల్ కోఆర్డినేటరు తదితరులు పాల్గొన్నారు.



సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు



లోవకు పోటెత్తిన భక్తులు

● ఆలయానికి 1.59 లక్షల ఆదాయం

తుని రూరల్, ఏప్రిల్7: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లోవ దేవస్థానం ఆదివారం భక్తుల కోలాహలంగా మారింది. అమ్మవారి దర్శనార్థం తెలుగురాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. అమ్మవారి దర్శనార్థం ప్రత్యేక క్యూలైన్‌లో బారులుతీరిన భక్తులు తల్లిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సమేతంగా లోవకు తరలివచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో దేవస్థానం ఏర్పాటుచేసిన వసతిగదులు, షెడ్‌లలో వంటావార్పులు చేసుకుని కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో విశ్వనాథరాజు తెలిపారు. ఆదివారం ఒక్కరోజే వివిధ విభాగాలద్వారా ఆలయానికి రూ.1.59లక్షలు ఆదాయం సమకూరినట్లు ఈవో స్పష్టం చేశారు.

ఉత్తరకంచి బ్యాంక్ దోపిడీ కేసులో

ఏ1 నిందితుడి అరెస్ట్

ప్రత్తిపాడు, ఏప్రిల్ 7: కాకినాడజిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి బ్యాంక్ దోపిడీ కేసులో ఆదివారం ఏ1 నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్ట్ చేసిన నిందితుల సంఖ్య 5కు చేరింది. ఉత్తరకంచి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్‌లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలకు చెందిన దుండగులు చోరీకి పాల్పడి భారీ ఎత్తున బంగారం, నగదును దోచుకున్నారు. దీనిపై జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించి పలుబృందాలను ఏర్పాటుచేసి ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మార్చి6న ఈ కేసులో నలుగురు వ్యక్తులను ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీ లతాకుమారి, సీఐ శేఖర్‌బాబు, ఎస్ఐ పవన్‌కుమార్‌లు బృందాలు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహ్మద్ సావేత్ హాసన్‌ను ఆదివారం అరెస్ట్‌చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

అంతర్వేది, ఏప్రిల్ 7: వీవీ మెరక గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు, గ్రామశాఖ అధ్యక్షుడు చెల్లుబోయిన జయబాబు ఇంటి వద్ద జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులతో కలిసి ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్ ఆదివారం సమావేశమయ్యారు. అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామసమస్యల పరిష్కార దిశగా ప్రయాణం చేస్తామనిహామీఇచ్చారు. గుబ్బల ఫణికుమార్, తాడి సత్యనారాయణ, దిరిశాల బాలాజీ, ఉండపల్లి అంజి, రావూరి నాగు, చాగంటి స్వామి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి ఏర్పాటు

ముమ్మిడివరం కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు

ముమ్మిడివరం, ఏప్రిల్ 7: రాష్ట్ర ప్రయోజనాలు, భావితరాల ఉజ్వల భవిష్యత్తుకు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ఏర్పాటైందని ముమ్మిడివరం నియోజకవర్గ కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. ముమ్మిడివరంలోని శ్రీకృష్ణదేవరాయ మహిళా కళాశాలల ఆవరణలో అత్తిలి బాబూరావు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల ఆత్మీయ సమావేశంలో బుచ్చిబాబు మాట్లాడారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో సంక్షేమ పథకాల ముసుగులో ప్రజా ధనాన్ని దోచుకున్నారన్నారు. పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ఎటువంటి అమరికలు లేకుండా అంతా కలిసి ప్రయానిద్దాం, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, వైసీపీ నిలిపివేసిన సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని రూ.1800 కోట్లతో అభివృద్ధి చేశాం. మరింత అభివృద్ధిని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అమలాపురం పార్లమెంటు ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్ మాట్లాడుతూ తన తండ్రి బాలయోగి ఆశయ సాధనకు కృషి చేస్తానన్నారు. కోనసీమ ప్రజల చిరకాల వాంఛ కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్‌ను పూర్తిచేసి రైలుకు కూతను ప్రజలకు వినిపిస్తానన్నారు. కోకోనట్ బోర్డు ఏర్పాటు, అధ్వానంగా ఉన్న రోడ్ల ఆధునికీకరణకు కృషి చేస్తానన్నారు. జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ తమకు జనసేన పార్టీ పవన్‌కల్యాణ్ ఆదేశాలే శిరోధార్యమన్నారు. తమకు పదవులు ముఖ్యం కాదని, పార్టీ సిద్ధాంతాలు ముఖ్యమని, నియోజకవర్గ ఇన్‌చార్జి పార్టీని వీడి వైసీపీలోకి వెళ్లినా జనసేన పార్టీ కార్యకర్తలెక్కడా మనోధైర్యాన్ని కోల్పోలేదన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, తాడి నరసింహరావు, నడింపల్లి సుబ్బరాజు, దూడల స్వామి, మద్దింశెట్టి పురుషోత్తం, మోకా బాలప్రసాద్, గుద్దటి జమి, ముత్యాల జయలక్ష్మి, రంబాబ రమేష్, గోదశి పుండరీష్, పుణ్యమంతుల సూరిబాబు, లంకలపల్లి సత్యనారాయణ, మెండా శివకోటి, దాట్ల పృథ్విరాజ్, గొలకోటి వెంకటరెడ్డి, అంగాడి నరసింహమూర్తి, చెల్లి అశోక్, అర్ధాని శ్రీనివాసరావు, గొలకోటి దొరబాబు, సాకా సీతాదేవి, అత్తిలి బాబూరావు, చిల్లా అనూష, గూడాల నాని పాల్గొన్నారు.


సమావేశమైన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

కూటమి అభ్యర్థులను గెలిపించండి

మామిడికుదురు, ఏప్రిల్ 7: కూటమి అభ్యర్థులు అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్, పి.గన్నవరం నియోజకవర్గ జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణలు ప్రచారాన్ని మామిడికుదురులో ఆదివారం ప్రారంభించారు. పాశర్లపూడిలంక నుంచి ప్రచారాన్ని ప్రారంభించగా మహిళలు అభ్యర్థులకు నుదుట తిలకం దిద్ది హారతులతో స్వాగతం పలికారు. పాశర్లపూడిలంక, మాకనపాలెం, ఆదుర్రు, లూటుకుర్రు గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఎంపీ ఓటుగా సైకిల్ గుర్తుపై, ఎమ్మెల్యేకు గాజు గ్లాసుపై ఓటు వేసిగెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నామన రాంబాబు, అడబాల తాతకాపు, బోనం బాబు, మొల్లేటి శ్రీనివాస్, కొమ్ముల కొండలరావు, జాలెం శ్రీనివాసరాజా, ఆయా పార్టీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదార్థంలోని రుచే శక్తి

అమలాపురం టౌన్, ఏప్రిల్ 7: పదార్థంలోని రుచే శక్తి అని, మానవ శరీరంతో ఆరు చక్రాలకు ఆరు రుచులు, ఆరు రంగులు ఉంటాయని ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ కొమ్ముల ధన్వంతరీనాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఆయన పట్టణంలోని శ్రీగౌతమ మహర్షి గోసంరక్షణ గోశాలను సందర్శించి రూ.10వేలు విరాళమిచ్చారు. నల్లా స్వామిరూ.7,500, వంటెద్దు స్వామినాయుడు (బాబి), జీఎస్ఆర్ మోహనరావు, డీవీవీ సత్యనారాయణ, ఎస్‌ఎస్ సుబ్రహ్మణ్యప్రసాద్ ఒక్కొక్కరు రూ.5వేలు చొప్పున విరాళాలు అందించారు. డాక్టర్ కొమ్ముల ప్రియాంకనాయుడు, కేవీ మావుళ్లయ్య, లింగోలు విస్సు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్లకు విరామం

అమలాపురం రూరల్, ఏప్రిల్ 7: జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీచేసే అభ్యర్థుల వివరాలను ఏఐసీసీ ప్రకటించినందున ఇప్పటివరకు నియోజకవర్గ స్థాయిలో కన్వీనర్లగా నియమించిన వారికి విరామం ఇచ్చినట్టు జిల్లా శాఖ అధ్యక్షుడు కామనప్రభాకరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్వీనర్లగా పనిచేసిన వారు పూర్వ పదవుల్లో కొనసాగుతారన్నారు.

రైతుల రాయితీల కోసం చంద్రబాబుకు విజ్ఞప్తి



రాజోలు, ఏప్రిల్ 7: రైతుల రాయితీల కోసం మాజీ సీఎం చంద్రబాబు నాయుడుకు పాలకొల్లులో కోనసీమ రైతు పరిరక్షణ సమితి ముఖ్య సలహాదారుడు బోనం నాగేశ్వరరావు కలిసి ఒక నివేదికను అందజేశారు. ఈసందర్భంగా ఆదివారం బోనం స్వగృహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ నాల్గోసారి సీఎంగా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టనున్నారని జోస్యం చెప్పారు. చంద్రబాబు సీఎంగా ఉన్న హయాంలో రైతులకు అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందాయన్నారు. సీఎం జగన్ రైతులకు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. రైతులకు రాయితీలిచ్చి ఆదుకోవాలని, హార్టీకల్చర్‌ను ప్రోత్సహించాలని చంద్రబాబును కోరానని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక, పునాది విద్య

కపిలేశ్వరపురం, ఏప్రిల్ 7: ప్రభుత్వం పాఠశాలల్లో గుణాత్మక, పునాది విద్య అందిస్తోందని, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లాఅకడమిక్ మోనటరింగ్ అధికారి(ఏఎంవో) పి.రాంబాబు కోరారు. స్థానిక దేవీసెంటర్‌లో శనివారం రాత్రి ఎంపీపీ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయనమాట్లాడారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు అందజేసారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం వంగా శ్రీనివాస్, డీవీ రాఘవులు, పీఎంసీ చైర్మన్ మేకా లక్ష్మీదుర్గ, యూటీఎఫ్ గౌరవఅధ్యక్షుడు ఎంపీ రమణారావు, హెచ్‌ఎం అంబటి శ్రీనివాస్, అగస్త్యేశ్వరరావు, ఎంఐఎస్ టి.సురేష్, సీఆర్పీలు సరిత, వెంకటేష్ , వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఎంఆర్సీ సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

కపిలేశ్వరపురం, ఏప్రిల్7: వ్యాధుల బారిన పడకుండా ప్రతీ ఒక్కరూ ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని అంగర పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా. రత్నకుమారి అన్నారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. నాఆరోగ్యం-నాహక్కు, ఎంత డబ్బు, వందల ఎకరాలు భూములున్నా వాటిని అనుభవించేందుకు శారీరకంగా, మానసికంగా, ధృడంగా, ఆరోగ్యంగా ఉండాలన్నారు. సమావేశంలో ఎంపీహెచ్ఈవో మల్లికార్జునుడు, హెచ్ఈ రామారావు, హెచ్‌వీ మేరీమణి, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు ఆర్థికసాయం

మామిడికుదురు, ఏప్రిల్ 7: పాశర్లపూడిలంకలో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి లూటుకుర్తి కీర్తన, ఉప్పాటి రమేష్‌లకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నేదునూరి రాజేష్ రూ.5వేలు వంతున అందించారు. పట్ల రాజేష్, శ్రీరామ్, తేజ, భాను, కార్తీక్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ఆలమూరు, ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పెదపళ్ల, చొప్పెల్లల్లో ఆదివారం భారీ ర్యాలీలు నిర్వహించారు. పెదపళ్ల వైద్యాధికారి పి.భవానీ శంకర్, చొప్పెల్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డి.సువర్చలాదేవి అధ్వర్యంలో సిబ్బంది నా ఆరోగ్యం-నా హక్కు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆరోగ్య సూత్రాలను వివరించి ప్రజలను చైతన్యపరిచారు.

అరటి మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తా

రావులపాలెం, ఏప్రిల్ 7: తాము అధికారంలోకి రాగానే రావులపాలెం అరటి మార్కెట్ యార్డును అన్ని హంగులతో అభివృద్ధి చేస్తామని కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం ఆయన మార్కెట్ యార్డులో పర్యటించి అరటి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ కరపత్రాలను అందజేశారు.

టీడీపీ హయాంలోనే బీసీలకు గుర్తింపు


పుల్లేటికుర్రులో ఐక్యత చాటుతున్న బీసీ సంఘీయులు

అంబాజీపేట, ఏప్రిల్ 7: టీడీపీ హయాంలో బీసీలకు మంచి గుర్తింపు లభించిందని కోనసీమ జిల్లా శెట్టిబలిజ సాధికారిక కన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, నియోజకవర్గ కోకన్వీనర్ నామన రాంబాబు అన్నారు. పుల్లేటికుర్రు కర్తభక్త కల్యాణ మండపంలో ఆదివారం జరిగిన నియోజకవర్గ జయహో బీసీ సమావేశంలో వారు మాట్లాడారు. టీడీపీ హయాంలో బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేసి అనేక పథకాలు అందించారన్నారు. కులవృత్తిదారులకు పనిముట్లు, యంత్రాలను అందించి ఆర్థిక చేయూత అందించారన్నారు. లోక్‌సభ అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్, అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా బీసీ సంఘీయులంతా కృషిచేయాలన్నారు.సమావేశంలో రాష్ట్ర ఏంబీసీ కన్వీనర్ పెంద్ర రమేష్, జిల్లా బీసీ కార్యదర్శి బొంతు పెదబాబు, జనసేన జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, నాయకులు నేదునూరి కళ్యాణ్, యడ్లపల్లి తుక్కియ్య, వాసంశెట్టి చినబాబు, దొమ్మేటి సాయికృష్ణ, చిటికెన నాని, గుడాల ఫణి, కాసా నాగమల్లేశ్వరరావు, కాగితాపల్లి సుబ్బారావు, యనమదల రాజబాబు, దొమ్మేటి శ్యామ్, పితాని కేశవరావు, దాసరి శ్రీను, మట్టపర్తి భారతి, దొమ్మేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు

ఐ.పోలవరం, ఏప్రిల్7: కేశనకుర్రు పంచాయతీ అక్కుపువానిచెరువు, పెదపేటకు చెందిన 60మంది వైసీపీని వీడి ముమ్మిడివరం అసెంబ్లీ, అమలాపుర పార్లమెంటు కూటమి అభ్యర్థులు దాట్ల బుచ్చిబాబు, గంటి హరీష్‌మాధుర్ సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారిలో వనచర్ల దుర్గాప్రసాద్, వనచర్ల వీరవెంకట సత్యనారాయణ, వనచర్ల గిరిబాబు, వనచర్ల అనీల్, వనచర్ల బాలకృష్ణ, సురేష్, గంజా వీరబాబు, యనమదల మణికంఠ, శీలం రవి ఉన్నారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, ఇందుకూరి శ్రీనివాసరాజు, బీర సత్యకుమారి, గాదిరాజు రామకృష్ణంరాజు, వనచర్ల వెంకటేశ్వరరావు, కాశి శ్రీహరి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. కాగా తాళ్లరేవు పంచాయతీ ముత్యాలమ్మగుడి గిడ్లవారిపేటకు చెందిన వడ్డి విజయకుమార్ ఆధ్వర్యంలో వైసీపీ యువత మురమళ్ళ క్యాంపు కార్యాలయం వద్ద దాట్ల బుచ్చిబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. చేరిన వారిలో అల్లంపల్లి చిన్న, అల్లంపల్లి సత్యనారాయణ, పాలిమాటి అన్నవరం, పులుగుల అప్పారావు, కొంబత్తుల శ్రీనివాసరావు, పి.లోవరాజు, పి.నాని, వడ్డి అశోక్, పి.అప్పారావు, బళ్ళ చిరంజీవి, వడ్డి వీరప్రసన్న తదితరులున్నారు.


దాట్ల బుచ్చిబాబు, గంటి హరీష్‌మాధుర్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

సామాజిక అభివృద్ధికి తోడ్పడేదే అభ్యుదయ సాహిత్యం



అమలాపురం టౌన్, ఏప్రిల్ 7: సామాజిక అభివృద్ధికి తోడ్పడేదే అభ్యుదయ సాహిత్యమని శ్రీశ్రీ కళా వేదిక జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ పేర్కొన్నారు. ఉగాది కవి సమ్మేళనంలో భాగంగా కవులు అక్షర కోకిలలై ముందే కూసాయన్నారు. అమలాపురం లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో శ్రీశ్రీ కళా వేదిక, కోనసీమ రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ శతాధిక ఉగాది కవి సమ్మేళనం, కవితోత్సవం నిర్వహించారు. కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో జరిగిన సాహితీ సభలో కళా వేదిక జిల్లా శాఖ గౌరవాధ్యక్షుడు రుద్రరాజు నానిరాజు మాట్లాడుతూ కవులు అక్షర శిల్ప నైపుణ్యంతో సమాజంలోని వాస్తవాలను బహిర్గతం చేయాలన్నారు. అంతర్జాతీయ సమన్వయకర్త, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి మాట్లాడుతూ హృదయానికి హత్తుకునేలా కవిత్వం సాగాలన్నారు. కాలంతో పాటు కవిత్వం మారాలని, అందుకు అనుగుణంగా నూతన సాహిత్య సృష్టి జరగాలని జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టిలలిత పిలుపునిచ్చారు. అనంతరం శ్రీశ్రీ కళా వేదిక జిల్లా శాఖ అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి, జిల్లా కన్వీనర్ బీవీవీ సత్యనారాయణ మాట్లాడారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిసా తదితర ప్రాంతాల నుంచి 150మంది కవులు కవితలు వినిపించారు. నానిరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బాలార్జున సత్యనారాయణ, జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్థసారథి, అరవ జయపాల్, జిల్లా కమిటీ సభ్యులు పోలిశెట్టి అనంతలక్ష్మీదేవి, కుంపట్ల సుభాషిణి, అరిగెల బలరామమూర్తి, జల్లి సుజాత, శ్రీగిరి పద్మావతి, శ్రీగిరి గోపాలకృష్ణ, గుర్రం రామకృష్ణారావు, కడలి సత్యనారాయణ పాల్గొన్నారు.

భవిష్యత్తు అంతా కూటమిదే


సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి సుబ్బారాయుడు

మలికిపురం, ఏప్రిల్7: రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిదే రాజ్యాధికారమని మాజీ మంత్రి, రాజోలు, పి.గన్నవరం పరిశీలకుడు కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. రాష్ట్రంలో కూటమి హవా నడుస్తుందన్నారు. రాజోలు అభ్యర్థి దేవ వరప్రసాద్‌కు ఈప్రాంత సమస్యలపైనా ఎనలేని అవగాహన ఉందని, ఆయన తనకున్న అనుభవంతో నియోజకవర్గాన్ని బంగారు బాటలో నడిపిస్తారన్నారు. మీరంతా కూటమి అభ్యర్థి విజయానికి కలిసితో పనిచేయాలన్నారు. కూటమి అభ్యర్థి వరప్రసాద్ మాట్లాడుతూ రాజోలులో విజయం సాధించి, ఆ విజయాన్ని పవన్‌కల్యాణ్‌కు గిఫ్ట్‌గా అందిద్దామన్నారు. గ్రామాల్లో పర్యటిస్తుంటే అపూర్వ స్పందన కనిపిస్తుందని, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, మోదీలపై ప్రజలకు నమ్మకం ఉందన్నారు. మలికిపురం ఎల్ఎస్ ల్యాండ్ మార్కులో ఆదివారం జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేమా, టీడీపీ మండల నాయకులు ముప్పర్తి నాని, అడబాల యుగంధర్, గుబ్బల శ్రీనివాస్, మొల్లేటి శ్రీనివాస్, రాజోలు ఎంపీపీ కేతా శ్రీనివాస్, గుండుబోగుల పెదకాపు, తాడి మోహన్, గెడ్డం మహలక్ష్మిప్రసాద్, దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి, మంగెన భూదేవి, బందెల పద్మ, మోకా పార్వతి, జక్కంపూడి శ్రీదేవి, గుండాబత్తుల తాతాజీ, రవికిరణ్ పాల్గొన్నారు.

'బీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించింది టీడీపీయే'

ఉప్పలగుప్తం, ఏప్రిల్ 7: వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఏకైకపార్టీ టీడీపీ మాత్రమేనని అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఆదివారం గొల్లవిల్లిలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన గ్రామకమిటీల అధ్యక్షులు చీకట్ల ఏసు, చిక్కం జంగమయ్య, ఆకుల రాము, చిక్కం కాసు ఆధ్వర్యంలో జయహో బీసీ సమావేశం జరిగింది. మత్స్యకార సాధికార సమితి జిల్లా కన్వీనర్ లంకే భీమరాజు మాట్లాడుతూ వైసీపీ పాలకులు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తోందన్నారు. టీడీపీ పాలనలో బీసీలే ప్రధాన భూమిక పోషించిన సంగతిని గుర్తించుకోవాలని సూచించారు. సమావేశంలో బీసీ నాయకులు చప్పిడి వెంకటనాగేశ్వరరావు, కడలి శ్రీనివాసరావు, చప్పిడి వెంకటేశ్వరరావు (కిరణ్). బొక్కా శ్రీను, రెడ్డినాగేశ్వరరావు, అయినాపురపు దుర్గారావు, లంకే శ్రీను, జాన శంకరం, బొక్కా సూరిబాబు, జనసేన, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.


ఉప్పలగుప్తం: మాట్లాడుతున్న అయితాబత్తుల ఆనందరావు

కూటమి విజయంతోనే రాష్ట్ర భవిష్యత్తు

అమలాపురం టౌన్, ఏప్రిల్ 7: కూటమి అభ్యర్థుల విజయంతోనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అథోగతి పాలైందని విమర్శించారు. భవిష్యత్తులో పుట్టే బిడ్డలపై కూడా అప్పులు మిగిల్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆదివారం అమలాపురం పట్టణ పరిధిలోని 9,10,11 వార్డులో ఆనందరావు ఇంటింటా ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. సూపర్-6 పథకాలను ప్రజలకు వివరించారు. అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, నాయకులు చిక్కాల గణేష్, చెరుకూరి సాయిరామ్, జంగా అబ్బాయివెంకన్న, ఆశెట్టి ఆదిబాబు, నల్లా స్వామి, మల్లుల పోలయ్య, అరిగెల నానాజీ, జనసేన నాయకులు నల్లా శ్రీధర్, సూదా చిన్నా, మహదశ నాగేశ్వరరావు, పడాల నానాజీ, ఆకుల బుజ్జి, పిండి రాజా, నందుల సత్తిబాబు, లింగోలు పండు, గొలకోటి విజయలక్ష్మి, భాస్కర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్రస్వామి సంబరం



మామిడికుదురు, ఏప్రిల్ 7: బి.దొడ్డవరంలోని బొలిశెట్టివారి పాలెంలో వీరభద్రస్వామి సంబరాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తుల కోలాహలం నడుమ బాణసంచా కాల్పులతో వైనతేయ నది వరకు భక్తులు ఊరేగింపుగా వెళ్లి నదీస్నానం ఆచరించి అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక భక్తుడు బొలిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో భక్తులు జమ్మిచెట్టు వద్ద పూజలు చేశారు. అనంతరం జరిగిన భారీ అన్నసమారాధనలో అధికసంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

తైక్వాండోతో ఆత్మరక్షణ

అంబాజీపేట, ఏప్రిల్ 7: తైక్వాండో క్రీడతో ఆత్మరక్షణ కలగడంతో పాటు శారీర ధృడత్వం పెరుగుతుందని ఎస్ఐ కె.చిరంజీవి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తైక్వాండో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణను ఆదివారం ఎస్ఐ పరిశీలించారు. అనంతరం న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో గ్రేడింగ్ టెస్టులో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లను ఎస్ఐ అందించారు. కార్యక్రమంలో కోచ్ మణికంఠ, క్రీడాకారులు పాల్గొన్నారు.

గీతా సారాన్ని తెలుసుకుంటేనే జీవిత పరమార్థం

రాయవరం, ఏప్రిల్7: ప్రతిఒక్కరూ తప్పనిసరిగా భగవద్గీత చదవడంతో పాటు గీతా సారాన్ని అర్థం చేసుకుని నడుచుకోవడంతోనే జీవిత పరమార్థం దక్కుతుందని ఇస్కాన్ ప్రతినిధి రాధా మనోహరదాస్ పిలుపునిచ్చారు. ఆదివారం వెదురుపాకలో గీతామందిరాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లోను భగవద్గీత ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుంచి భగవద్గీత నేర్పించడం ద్వారానే ఉత్తమ నడవడిక సాధ్యమౌతుందన్నారు. ప్రతి ఆదివారం పిల్లలకు భగవద్గీత నేర్పిస్తున్న నిర్వాహకులను మనోహరదాస్ అభినందించారు. అనంతరం గీతా మందిరం నిర్వాహకులు మనోహరదాస్‌ను సత్కరించారు. కార్యక్రమంలో గీతామందిరం నిర్వాహకుడు సత్తి రామకృష్ణారెడ్డి, వేదపండితుడు కొత్తూరి సాయి శంకరశర్మ, చింతా సుబ్బారెడ్డి, పడాల శివమణికంఠరెడ్డి వెదురుపాక, కొంకుదురు పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

వెదురుపాకలో ఇఫ్తార్ విందు

రాయవరం, ఏప్రిల్ 7: వెదురుపాకలో మసీదు నిర్వాహకుడు షేక్ అహ్మద్ భాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. తౌలుత ఇమామ్ ఆఫీజ్ మహ్మద్ అబూ బక్కర్ పాల్గొని ప్రార్థనలు చేశారు. పలువురు గ్రామస్థులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో షేక్ ఖాజాబాబు, మహబూబ్ భాషా, సయ్యద్ భాషా, సలీం, వల్లీ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కోళ్ల ఫారం దగ్ధం.. రూ.5లక్షలు ఆస్తి నష్టం

ఆత్రేయపురం, ఏప్రిల్ 7: వద్దిపర్రులో ఆదివారం ఇందుకూరి వెంకటసత్యనారాయణకు చెందిన కోళ్లఫారం దగ్ధమైంది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా కోళ్లఫారం షెడ్లు, విద్యుత్ సామగ్రి ఆహుతయ్యాయి. సంఘటనాస్థలాన్ని ఎస్ఐ శ్రీనివాస్, వీఆర్వో ఏలియా పరిశీలించి సుమారు రూ.5 లక్షలు ఆస్తి నష్టం సంభవించిందని అంచనా వేశారు.

నూకాలమ్మకు వెండి గరగ బహూకరణ

మామిడికుదురు, ఏప్రిల్ 7: మామిడికుదురు గ్రామదేవత నూకాలమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన ఈలి శ్రీనివాసరావు-అలివేలు మంగతాయారు దంపతులు రూ.1.42లక్షలు విలువైన 1750 గ్రాముల వెండి గరగను అమ్మవారికి ఆదివారం సమర్పించారు. గరగను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి ఆలయ అర్చకులకు అందించారు. గరగకు సంప్రోక్షణచేసిన అనంతరం అమ్మవారి సేవలో వినియోగిస్తామని అర్చకులు తెలిపారు.

సినిమా గైడ్

అమలాపురం

వెంకటరామ	: బహుముఖం
వెంకటరమణ	: భరతనాట్యం
శ్రీలలిత	: గో ఎట్ లైఫ్
శేఖర్ స్క్రీన్-1	: మంజుమ్మల్‌బాయ్స్
శేఖర్ స్క్రీన్-2	: ఓంబీమ్‌బుష్
రమా	: డీజేటిల్లు స్క్వేర్
గణపతి	: భీమా
వెంకటపద్మావతిస్క్రీన్-1	: ఫ్యామిలీ స్టార్
వెంకటపద్మావతి స్క్రీన్-2	: గాడ్జిల్లా అండ్‌కాంగ్

భట్లపాలికలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

కె.గంగవరం, ఏప్రిల్7: భట్లపాలికలో ఆదివారం గిడ్ల వీరప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాకినాడ సత్యస్కాన్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ షెల్టర్‌ను, లైఫ్ లైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కోరుకొండ భానుమతి అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ కాశి రామారావు, పెనుమాల సుధీర్, ఎస్.రాజేష్, కాశి జ్యోతి, రవ్వా భూషణం, జిల్లెల శ్రీనివాసరావు, చంద్రరావు, పండు అశోక్‌కుమార్, గ్రామపెద్దలు, ఓసీ, బీసీ నాయకులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో క్షతగాత్రులకు మల్లాడి పరామర్శ



యానాం, ఏప్రిల్7: విశాఖపట్నం సముద్రంలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న యానానికి చెందిన సంగాని పెద్దసత్తిబాబు, దండుప్రోలు శ్రీనులను శనివారం రాత్రి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పరామర్శించారు. వారికి అందుతున్న వైద్యసేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సంఘటను గురించి పుదుచ్చేరి సీఎం రంగసామి దృష్టికి తీసుకెళ్లి క్షతగాత్రులను ఆదుకుంటామని తెలిపారు.

అచ్చెన్నాయుడు కుటుంబానికి టీడీపీ నాయకుల పరామర్శ

రాజోలు, ఏప్రిల్ 7: మాతృ వియోగంతో బాధపడుతున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, కుటుంబ సభ్యులను టీడీపీ రాజోలు నియోజకవర్గ నేతలు ఆదివారం పరామర్శించారు. టీడీపీ వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిఠాపురం నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు బోళ్ల వెంకరమణ, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్‌బాబు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్‌లు శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ వెళ్లి అచ్చెన్నాయుడు, ఆయన సోదరులు ప్రసాదరావునాయుడు, ప్రభాకరరావులను పరామర్శించారు. కళావతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్

ముమ్మిడివరం, ఏప్రిల్ 7: ఇటీవల్ ఎన్టీఆర్ చిల్తల్ 67వ అండర్-17 స్కూలు గేమ్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ముమ్మిడివరంహెల్దీలైఫ్ జిమ్ విద్యార్థి దొమ్మేటి వేణుసాగర్ రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించినట్టు జిమ్ కోచ్ వాసంశెట్టి నరేష్ తెలిపారు. చిన్న వయసులోనే 355 కిలోల వెయిట్ లిఫ్టింగ్ చేసి బంగారు పతకం సాధించి నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించాడు. ఈసందర్భంగా వేణుసాగర్‌ను పలువురు అభినందించారు. కాట్రేనికోన మండలం తిమ్మాపురానికి చెందిన వేణుసాగర్ అమలాపురం నారాయణ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. గ్రామస్తులు, హెల్దీలైఫ్ జిమ్ సభ్యులు రూ.40వేలు విలువైన లిఫ్టింగ్ కాస్ట్యూమ్స్‌ను సమకూర్చగా ముమ్మిడివరం సీఐ ఎస్.కొండయ్య ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో కైదం వంశీ, ఇండుగుల కుమార్, సంసాని నాగరాజు, టేకి వీరేష్, మణికంఠ, జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

ఒక రైతుకు లబ్ధి చేకూర్చే చర్యలు

మామిడికుదురు, ఏప్రిల్ 7: ఒక రైతుకు లబ్ధి చేకూర్చేవిధంగా అధికారులు ప్రయత్నించడంతో తమ పంట పొలాలు బీటలు వారుతున్నాయని మగటపల్లి చెన్నడం గ్రామానికి చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ పొలాలకు సాగునీరు అవసరం ఉండగా అదే కాల్వపై సాగు చేస్తున్న ఒక రైతుకు ఉపయోగపడేలా పంట కాల్వను నిలిపివేయడంతో పంట పొలాలు బీటలువారాయన్నారు. బాధ్యులైన నీటిపారుదల శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని పొలాల వద్ద నిరసన తెలిపారు. రైతులు బండారు సాయిబాబు, బొలిశెట్టి జయరామ్, తాతాలు, బత్తుల పెద్దిరాజు, విల్లూరి శ్రీను పాల్గొన్నారు.

'సమాజ శ్రేయస్సుకు పాటుపడేది బ్రాహ్మణులే'



బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న సత్యానందరావు

కొత్తపేట, ఏప్రిల్ 7: స్థానిక కాపు కల్యాణ మండపంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి బ్రాహ్మణుల ఆత్మీయసమావేశం నిర్వహించారు. కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు పాటుపడేది బ్రాహ్మణులే అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుచేసి రూ.85కోట్లనిధులను అప్పటి సీఎం చంద్రబాబు మంజూరు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బ్రాహ్మణవర్గానికి మొండిచెయ్యి చూపించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడతారన్నారు. బ్రాహ్మణ సంఘ నాయకులు కె.బుచ్చిరాంప్రసాద్, డొక్కా నాథ్‌బాబు, ఏవీ రమణ, మొక్కపెల్లి రామం, రాణి శ్రీనివాస శర్మ, కీర్తి వెంకటేశ్వరరావు, సత్తిరాజు ఉషారాణి, దుగ్గిరాల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

బండారు ప్రచారం

ఆత్రేయపురం, ఏప్రిల్ 7: కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు ఆదివారం అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్, జనసేన ఇన్‌చార్జి బండారు శ్రీనివాసరావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణలతో కలిసి ఆదివారం ఆత్రేయపురంలో ప్రచారం నిర్వహించారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు ఆధ్వర్యంలో వేలాది మంది వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. వైసీపీకి చెందిన ముదునూరి సోమరాజు, దండు సుబ్బరాజు, మరికొంత మంది ఆ పార్టీని వీడి టీడీపీలో చేరగా కండువాలుకప్పి ఆహ్వానించారు.

నాయకులను కలిసిన వరప్రసాద్

రాజోలు, ఏప్రిల్7: రాజోలు ఉమ్మడి అభ్యర్థి దేవవరప్రసాద్ ఆదివారం మలికిపురం మండలంలో ముఖ్య నాయకులను గ్రామాల్లో కలిశారు. ఉమ్మడి అభ్యర్థి విజయానికి కలసికట్టుగా పనిచేయాలని కోరారు. గూడపల్లి, గొల్లపాలెం, తూర్పుపాలెం గ్రామాల్లో పర్యటించారు. అడబాల సాయిబాబు, కటికిరెడ్డి గోపాలకృష్ణ, మట్టా అనంతలక్ష్మి, అడబాల హరినాథరావు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రవచనాలు

అంతర్వేది, ఏప్రిల్7: అంతర్వేదిలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రవచనకర్త డాక్టర్ శ్రీమాన్ పండిరత్న ఎంపీ అల్వార్‌స్వామి ఆధ్యాత్మిక అంశాలపై భక్తులకు ఉపదేశించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వెంకన్న ఆదాయం రూ.3.38 లక్షలు

ఆత్రేయపురం, ఏప్రిల్ 7: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,38,199 లభించినట్టు ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు.

అనుమతులు లేకుండా జెయింట్ వీల్ ఏర్పాటు

ఆలమూరు, ఏప్రిల్ 7: జాతర్లలో జెయింట్‌వీల్ ఏర్పాటుకు ఫైర్, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీ, విద్యుత్ శాఖల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి వుంది. అయితే ఆదివారం ప్రారంభమైన చింతలూరు నూకాంబికా అమ్మవారి జాతరలో కొన్ని శాఖలకు ఎటువంటి సమాచారం తెలపకుండా జెయింట్‌వీల్ ఏర్పాటుచేశారని మండపేట అగ్నిమాపక అధికారి ఎస్.హనుమంతరావు అన్నారు. నియమ, నిబంధనలు పాటించకుండా అనుమతి ఇవ్వడం వల్ల భారీ ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు.

చెక్‌పోస్టుల్లో ముమ్మర తనిఖీలు

రావులపాలెం, ఏప్రిల్ 7: మద్యం, కరెన్సీ నియంత్రణకు ఏర్పాటుచేసిన చెక్‌పోస్టుల్లో పోలీసులుముమ్మర తనిఖీలు చేపట్టారు. ముమ్మిడివరప్పాడు జంక్షన్, వద్ద, ఈతకోట, గంటి రోడ్లలో ఆదివారం సీఐ ఆంజనేయులు కార్లు, ద్విచక్రవాహనాలతో పాటు ఇతర వాహనాలను తనిఖీచేశారు. జాతీయ రహదారులపైనే కాకుండా ముఖ్య కూడళ్ల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నామని చెప్పారు.

వైద్యలింగానికి మద్దతుగా ప్రచారం

యానాం, ఏప్రిల్ 7: పుదుచ్చేరి లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వి.వైద్యలింగానికి మద్దతుగా పార్టీ ఇన్‌చార్జ్ మల్లాడి సత్తిబాబు, పార్టీ అధ్యక్షుడు అర్ధాది దినేష్ నేతృత్వంలో యానాం నియోజవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు మల్లాడి బీరాస్వామి, ప్రసాద్‌రాజు, సత్యనారాయణరాజు, అంజియ్య, చక్రవర్తి, బంగారం, మున్నా, గణేష్ పాల్గొన్నారు.

పొన్నాడ ఓదార్పు

కాట్రేనికోన, ఏప్రిల్ 7: బోటు ప్రమాదంలో గాయపడి విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తొమ్మిది మందిని, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కలెక్టర్‌తో మాట్లాడి బాధితులకు సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

పోలీసుల కవాతు

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఏప్రిల్ 7: రామచంద్రపురం మెయిన్ రోడ్డులో కేంద్రబలగాలు, పోలీసులు ఆదివారం కవాతు నిర్వహించారు. అనంతరం స్థానిక స్టీల్‌వెల్‌పేట, వైఎస్ఆర్ నగర్‌లో పోలీసులు సమావేశాలు ఏర్పాటుచేశారు. ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సీఐ దొరరాజు కోరారు. ఎస్ఐ సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.50వేలు సాయం

కపిలేశ్వరపురం, ఏప్రిల్ 7: టేకిలో ఆదివారం ఫిజియో థెరపీ చదువుతున్న గ్రామానికి చెందిన లంకలపల్లి దేవికి కళాశాల ఫీజు కోసం హైదరాబాద్‌లో బిల్డర్, కాకతీయ గ్రూప్ చైర్మన్ కమ్మ బ్రహ్మాజీ తరుపున కమ్మ ఆనందరావు, నెక్కంటి బుచ్చిరామారావులు ఆధ్వర్యంలో రూ.50వేలు చెక్కును అందజేసారు. వంక రామారావు, శ్రీనివాస్, కృపారావు, మురళి పాల్గొన్నారు.